క్లుప్తంగా

ప్రాచీన వైద్యం.. ఆయుర్వేదం



ఆయుర్వేద కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్సీ కోటిరెడ్డి

మిర్యాలగూడ: ప్రాచీన కాలంలో ఆయుర్వేదంతోనే వైద్య సేవలు అందించేవారని ఎమ్మెల్సీ కోటిరెడ్డి అన్నారు. బుధవారం పట్టణ శివారులోగల బోధి ధర్మ ఆయుర్వేద కేంద్రాన్ని సందర్శించి వైద్య శాల, గోశాలను పరిశీలించి మాట్లాడారు. ఆహారపు అలవాట్లు, జంక్‌ఫుడ్స్, శారీరక శ్రమ లేకపోవంతో అనేక మంది రోగాల బారీన పడుతున్నారని అన్నారు. చర్మ, కిడ్నీ, క్యాన్సర్ ప్రాణాంతకమైన వ్యాధులకు ఆయుర్వేదంలో మెరుగైన వైద్యం అందుబాటులో ఉందన్నారు. కార్యక్రమంలో నాయకులు జగ్గారెడ్డి, రవీందర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలి

మిర్యాలగూడ టౌన్ : అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందించే పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని మిర్యాలగూడ అర్బన్ సీడీపీవో రేఖ మమత అన్నారు. బుధవారం మిర్యాలగూడ మండలం ఆలగడప గ్రామంలో గల అంగన్‌వాడీ కేంద్రం–3ని ఆమె సందర్శించి మాట్లాడారు. బాలింతలు పిల్లలకు ఆరు నెలల పాటు ముర్రుపాలు ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచరు మణెమ్మ, హెల్పరు ప్రద్యుమ్న, పోషణ అభియాన్ కోఆర్డినేటర్ కవితతో పాటు గర్భిణులు, బాలింతలు, కిశోర బాలికలు తదితరులున్నారు.

కిష్టాపురంలో రుణమాఫీ సర్వే



రుణమాఫీ సర్వే చేస్తున్న ఏడీఏ దేవ్‌సింగ్

మిర్యాలగూడ: రుణమాఫీకి సంబంధించి రైతు కుటుంబ సభ్యుల నిర్ధారణ ప్రత్యేక యాప్ ద్వారా ఇంటింటికి వెళ్లి సర్వే చేస్తున్నట్లు ఏడీఏ దేవ్‌సింగ్ తెలిపారు. మండలంలోని కిష్టాపురం గ్రామంలో నిర్వహించిన రుణమాఫీ సర్వేలో ఆయన పాల్గొని మాట్లాడారు. రైతు కుటుంబ సభ్యుల వివరాలు ధృవీకరణ పత్రంలో పూర్తి చేసి వారి కుటుంబసభ్యుల ఆధార్ కార్డు జీరాక్స్ జతపరిచి కార్యదర్శిచే ధ్రువీకరించబడిన దరఖాస్తులను ఎంపీవో ప్రత్యేక యాప్‌లో వారితో ఫొటోలు, దరఖాస్తులను అప్‌లోడ్ చేస్తారన్నారు. కార్యక్రమంలో ఏవో సైదానాయక్, ఏఈవోలు హిమబిందు, షఫి, రైతులు పోరెడ్డి శంకర్‌రెడ్డి, రవి పాల్గొన్నారు.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఎదుట ఆందోళన

చింతపల్లి: మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అందుబాటులో ఉండని వైద్యులపై చర్యలు తీసుకోవాలని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి చనమోని రాములు కోరారు. బుధవారం మండల కేంద్రంలోని ఆరోగ్య కేంద్రం బీజేపీ నాయకులు నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో ప్రస్తుతం సీజనల్ వ్యాధులు పొంచి ఉన్న వైద్య సిబ్బంది ఆరోగ్య కేంద్రాలలో అందుబాటులో లేకపోవడంతో రోగులు ప్రైవేట్ ఆస్పత్రిలోనూ ఆశ్రయిస్తున్నారని ఆరోపించారు. ఆరోగ్య కేంద్రంలో మూడు స్టాఫ్ నర్స్ పోస్టులు ఖాళీగా ఉండడంతో వైద్య సిబ్బంది సేవలందించడంలో విఫలం చెందుతున్నారని పేర్కొన్నారు.సమయపాలన లేకుండా విధులకు హాజరవుతున్నారని ఆరోపించారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు రమేష్ యాదవ్, మనం శేఖర్, నగేష్, మహేష్, అభినవ్, మల్లేష్ పాల్గొన్నారు.

రేషన్ బియ్యం పక్కదారి పట్టించొద్దు

దేవరకొండ: రేషన్ బియ్యాన్ని పక్కదారి పట్టిస్తే చర్యలు తప్పవని డీఎస్‌ఓ వెంకటేశ్వర్లు హెచ్చరించారు. బుధవారం దేవరకొండలోని సాయిశివ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన దేవరకొండ నియోజకవర్గ స్థాయి రేషన్ డీలర్ల సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. రేషన్ బియ్యాన్ని ఎవరైనా కొనుగోలు చేసినా అమ్మినా చర్యలు తీసు కుంటామన్నారు. రేషన్ డీలర్లు దుకాణాల వద్ద విధిగా ధరల పట్టిక, స్టాక్ బోర్డులు ప్రదర్శించాలన్నారు. సమావేశంలో ఆర్డీఓ శ్రీరాములు, డీటీసీఎస్ హన్మంతు శ్రీనివాస్‌గౌడ్, సీఐ నర్సింహులు, ఉన్నారు.

రిజర్వేషన్లు కల్పించాలి

దేవరకొండ: బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పించిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదిర్శి చింతపల్లి శ్రీనివాస్‌గౌడ్ డిమాండ్ చేశారు.బుధవారం బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పట్టణంలోని తాటికోల్ చౌరస్తా వద్ద రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో అధికారంలో ఉన్న కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు రిజర్వేషన్ల విషయంలో మభ్యపెట్టి మోసం చేశాయని ఆయన ఆరోపించారు.ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం గత ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను అమలు చేయలేదని పేర్కొన్నారు. కార్యక్రమంలో రాజారా వు,కూరెళ్ల కృష్ణాచారి,చేరిపల్లి జయలక్ష్మి,తూటుపల్లి శ్రీను పాల్గొన్నారు.

‘ఓపెన్’ విద్యతో ప్రయోజనం

- టెన్త్, ఇంటర్ ప్రవేశాలకు నోటిఫికేషన్
- సెప్టెంబర్ 10 వరకు దరఖాస్తుల స్వీకరణ

హాలియా : మధ్యలో చదువు మానేసిన, చదువుకోవాలనే పట్టుదల ఉన్నవారికి ప్రభుత్వం తెలంగాణ ఓపెన్ స్కూల్ ద్వారా విద్యను అందిస్తున్నారు. పనులు చేసుకుంటూనే, సెలవు దినాల్లో విద్యను అభ్యసించ వచ్చు. టెన్త్, ఇంటర్ విద్యను పూర్తి చేసుకోవచ్చని పలువురు విద్యా వేత్తలు సూచిస్తున్నారు. ఓపెన్ విద్య రెగ్యులర్ విద్యతో సమానంగా సర్టిఫికెట్ ప్రాధాన్యం ఇస్తున్నారు. పలు కారాణాలతో చదువును మధ్యలోనే ఆపేసి..మళ్లీ కొనసాగిద్దామనే సంకల్పం ఉన్నవారికి ఓపెన్ స్కూల్ ఎంతో ఉపయోగపడుతుందని పలువురు విద్యావేత్తలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ స్టేట్ ఓపెన్ స్కూల్ సొసైటీ (టీఓఎస్‌ఎస్) ఆధ్వర్యంలో దూర విద్యా విధానాన్ని ప్రోత్సహిస్తోంది. ఇందులో భాగంగా పని చేసుకుంటూనే సెలవు దినాల్లో ఓపెన్ పాఠశాలల్లో తరగతులకు హాజరవుతూ చదువుకోవచ్చు. దీంతో వృత్తి పనులు చేసుకునే వారు, ప్రభుత్వ పథకాల్లో లబ్ధిపొందాలనేవారు ఓపెన్ స్కూల్ విద్య వైపు చూస్తున్నారు. ఇక్కడ సర్టిఫికెట్ ప్రాధానం ఉండడంతో ఓపెన్ స్కూల్‌లో చదివేందుకు చాలా మంది ముందుకు వస్తున్నారు.



దరఖాస్తు విధానం

పదో తరగతి చదివేందుకు ఎలాంటి విద్యార్హత అవసరం లేదు. 14 ఏళ్లు నిండిన ఆపై వయస్సు కలిగిన వారు దరఖాస్తు చేసుకోవచ్చు. వయస్సు నిర్ధారణ ధ్రువపత్రం తహసీల్దార్ లేదా మున్సిపల్ అధికారులు జారీ చేసి ఉండాలి. మధ్యలో బడి మానేస్తే అప్పటి ట్రాన్స్‌ఫర్ సర్టిఫికెట్ (టీసీ) ఆధార్ కార్డుతో దరఖాస్తు చేసుకోవచ్చు. పదవ తరగతి, ఇంటర్మీడియేట్ 2024–25 విద్యా సంవత్సరానికి సంబంధించి ఎలాంటి అపరాధ రుసుం లేకుండా సెప్టెంబర్ 10వ తేదీ వరకు అడ్మిషన్ పొందేందుకు అవకాశం ఉందని కేంద్ర నిర్వాహకులు, జెడ్పీహెచ్‌ఎస్ హాలియా హెచ్‌ఎం, కేంద్ర కో–ఆర్డినేటర్ గుండా కృష్ణమూర్తి తెలిపారు. అభ్యాసకులు ఆన్‌లైన్‌లో ఫీజు చెల్లించి రశీదును సమీపంలోని అధ్యయన కేంద్రాల్లో దరఖాస్తుతో సమర్పించాలని పేర్కొంటున్నారు.

సమాన గుర్తింపు

ఓపెన్ టెన్త్, ఇంటర్ మీడియట్ పూర్తి చేసుకున్న వారికి రెగ్యులర్ విద్యతో సమాన గుర్తింపు ఉంటుంది. ఉన్నత విద్య, పదోన్నతులు, ఉద్యోగాలు పొందడానికి చదువు మధ్యలో మానేసినవారికి, గృహిణులకు, వయోజనులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది. చదువుకోవాలనే ఆసక్తి కలిగిన అభ్యర్థులు ఓపెన్ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని కేంద్రం నిర్వాహకులు కోరుతున్నారు. ఉచితంగా పాఠ్యపుస్తకాలు, సెలవు దినాల్లో తరగతులు నిర్వహించడం, సబ్జెక్టుకు సంబంధించిన ఉపాధ్యాయులు, అధ్యాపకులతో బోధన, చదువుకోవాలనే పట్టుదల ఉన్నవారికి ఓపెన్ స్కూల్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది.

కనీస ఫీజుతోనే ప్రవేశాలు

ఓపెన్ టెన్త్, ఇంటర్ స్కూల్‌ను పట్టణంలోని హాలియా జెడ్పీహెచ్‌ఎస్ స్కూల్‌లో నిర్వహిస్తున్నాం. టెన్త్, ఇంటర్మీడియట్‌లో చేరేందుకు సెప్టెంబర్ 10వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం ఉంది. అపరాధ రుసుంతో ఈనెల 15 వరకు దరఖాస్తు చేసుకోవచ్చు. ఆసక్తి కలిగిన అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలి.

–గుండా కృష్ణమూర్తి, ఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్, హాలియా జెడ్పీహెచ్‌ఎస్

హాస్టల్ విద్యార్థుల కాస్మొటిక్ చార్జీలు పెంచాలి



పెద్దవూరకు చేరుకున్న ఎస్‌ఎఫ్‌ఐ బైక్ యాత్ర

పెద్దవూర: పెరుగుతున్న ధరలకు అనుగుణంగా సంక్షేమ వసతి గృహాల విద్యార్థులకు మెస్, కాస్మొటిక్ చార్జీలను పెంచాలని ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఆకారపు నరేష్, కంభంపాటి శంకర్‌లు అన్నారు. బుధవారం ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన మోటార్ సైకిల్ పోరుయాత్ర పెద్దవూరకు చేరింది. రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ సంక్షేమ హాస్టల్‌లలో విద్యార్థుల పరిస్థితి అగమ్యగోచరంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు కుంచం కావ్య, రమావత్ లక్ష్మణ్, కుర్ర సైదా, వెంకటేష్, రమేష్, రవీందర్, జగన్, వీరన్న, సాయి, పావని, మౌనిక, స్పందన, రవి, కిరణ్, సంపత్, నవదీప్, ప్రవీణ్, ఇద్దిరాములు తదితరులు పాల్గొన్నారు.

హాలియా : హాస్టల్ విద్యార్థులకు మెస్ కాస్మొటిక్ చార్జీలు పెంచాలని ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఆకారపు నరేష్, ఖమ్మంపాటి శంకర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విద్యార్థుల సమస్యల పరిష్కారానికి ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన మోటార్ సైకిల్ యాత్ర బుధవారం హాలియాకు చేరుకుంది. ఈ మోటార్ సైకిల్ యాత్రకు సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు అవుతా సైదులు స్వాగతం కలికారు. కార్యక్రమంలో కుంచం కావ్య, జిల్లా ఉపాధ్యక్షులు రమావత్ లక్ష్మణ్‌నాయక్, కుర్ర సైదా, బుడిగ వెంకటేష్, కోరే రమేష్, రవీందర్, జగన్, వీరన్న, సాయి, పావని, మౌనిక, స్పందన, రవి, కిరణ్ పాల్గొన్నారు.

పండుగలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి

దేవరకొండ: పండుగలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని దేవరకొండ ఆర్డీఓ శ్రీరాములు,డీఎస్పీ గిరిబాబు అన్నారు. బుధవారం పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన శాంతిసంఘం సమావేశంలో వారు మాట్లాడారు.వినాయకుడి మండపాల వద్ద ఉత్సవ కమిటీ నిర్వహకులు అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు.ఆయా మండపాల వద్ద ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా మున్సిపల్,పోలీస్‌శాఖ,విద్యుత్‌శాఖ అధికారులు చేపట్టాలని సూచిం చారు.మండపాల నిర్వహకులు ముందస్తుగా సంబంధిత అధికారుల అనుమతులు తీసుకోవాలని తెలిపారు. సమావేశంలో మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహ, కమిషనర్ భాస్కర్‌రెడ్డి, తహసీల్దార్ సంతోష్‌కిరణ్, సీఐ నర్సింహులు తదితరులున్నారు.



సమావేశంలో పాల్గొన్న ఆర్డీఓ, డీఎస్పీ

వ్యక్తిగత పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలి

కొండమల్లేపల్లి : విద్యార్థినులు వ్యక్తిగత పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని కొండమల్లేపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ ఉషారాణి పేర్కొన్నారు. బుధవారం ఎస్సీ గురుకుల పాఠశాల, కళాశాలలో బుధవారం విద్యార్థులకు వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. రక్తహీనత నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పోషకాహారం గురించి తెలియజేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శౌరీలు, సిహెచ్‌వో ఎల్.సుగుణబాయి, హెల్త్ సూపర్‌వైజర్ కె.రాణి, సువర్ణ, స్వాతి పాల్గొన్నారు.

అడవిదేవులపల్లి : విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలని ఎంఎస్‌ఓ రమావత్ దస్రు, డాక్టర్ అజహర్ అహ్మద్ అన్నారు. అడవిదేవులపల్లి మండల కేంద్రంలోని గిరిజన బాలుర వసతి గృహాన్ని బుధవారం వారు సందర్శించారు. వారి వెంట ఎంపీఓ ఎండి మోహసిన్ బిన్ అహ్మద్, డాక్టర్ రామాంజనేయులు, ఉమమహేశ్వరి ఉన్నారు.



విద్యార్థినులకు సూచనలు చేస్తున్న వైద్యాధికారి

విద్యార్థులకు ఉచిత కోచింగ్



కెరీర్ కౌన్సిలింగ్ ఇస్తున్న శ్రీపతిరావు (ఫైల్)

కొండమల్లేపల్లి : కొండమల్లేపల్లి జెడ్పీహెచ్‌ఎస్ గణిత ఉపాధ్యాయుడు కొలనుపాక శ్రీపతిరావు పేద విద్యార్థులకు ఉచితంగా కోచింగ్ ఇస్తూ.. ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. గణిత ఉపాధ్యాయునిగా 2015 నుంచి 2024 వరకు కొండమల్లేపల్లిలో పని చేశారు. గణితం అంటే భయపడే విద్యార్థుల కోసం పరిశోధనాత్మక పుస్తకాన్ని రచించి విద్యార్థులకు అందించారు. తెలుగులో తప్పులు లేకుండా చదవడం, రాయడం కోసం తెలుగు భాషాభివృద్ధి ప్రణాళిక అనే పుస్తకాన్ని కూడా రచించారు. పదో తరగతి పూర్తయిన తర్వాత పిల్లలకు పాలిసెట్, టీఎస్ ఆర్‌జేసీ వంటి తదితర ప్రవేశపరీక్షలకు సంబంధించి గణితం, భౌతిక, రసాయన శాస్త్రంపై ఆన్‌లైన్‌లో కోచింగ్ ఇస్తున్నారు. శ్రీపతిరావు కొలనుపాక అనే యూట్యూబ్ చానల్ ద్వారా విద్యార్థులకు అవసరమైన గణిత అంశాలను తెలియజేస్తున్నారు. మరోవైపు విద్యార్థులను మోటివేషన్ చేస్తూ భవిష్యత్తుకు భరోసా కల్పిస్తూ తనకంటూ ప్రత్యేక స్థానం సాధించుకున్నారు.

మిర్యాలగూడ సబ్ కలెక్టర్‌గా అమిత్ నారాయణ్

మిర్యాలగూడ : మిర్యాలగూడ సబ్ కలెక్టర్‌గా అమిత్ నారాయణ్ గురువారం బాధ్యతలు చేపట్టనున్నారు. ఇప్పటివరకు అమిత్ నారాయణ్ వికారాబాద్‌లో అడిషనల్ కలెక్టర్‌గా పనిచేశారు. రెవెన్యూ డివిజన్ నుంచి సబ్ కలెక్టర్ స్థాయికి మిర్యాలగూడ డివిజన్ పెరిగినా కొత్తగా సిబ్బంది మాత్రం పెరగలేదు. అదే భవనం, అదే సిబ్బంది, బోర్డులు మాత్రం మారాయి. సబ్ కలెక్టర్ కార్యాలయంగా పేరు మార్చారు. అదేవిధంగా ఆర్డీఓ ఇప్పటివరకు వినియోగించిన కారు ముందు ఆయన పేరు తొలగించి సబ్ కలెక్టర్‌గా బోర్డు మార్చారు.

మున్సిపాలిటీకి చేరిన మట్టి విగ్రహాలు

మిర్యాలగూడ టౌన్ : మున్సిపాలిటీ పరిధిలో పంపిణీ చేయనున్న మట్టి విగ్రహాలు బుధవారం కలెక్టర్ కార్యాలయం నుంచి మున్సిపల్ కార్యాలయానికి చేరుకున్నాయి. మున్సిపాలిటీకి చేరుకున్న మట్టి విగ్రహాలను మున్సిపల్ కమిషనర్ మహ్మద్ యూసుఫ్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ వెంకటరమణలు పరిశీలించారు. వీటిని గురువారం కౌన్సిలర్లకు పంపిణీ చేస్తామని తెలిపారు.

గణేశ్ మండపాల ఏర్పాటుకు అనుమతి తప్పనిసరి

కొండమల్లేపల్లి : ప్రశాంత వాతావరణంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలను జరుపుకోవాలని కొండమల్లేపల్లి సీఐ ధనుంజయ్య సూచించారు. బుధవారం కొండమల్లేపల్లి పోలీస్ స్టేషన్‌లో నిర్వహించిన శాంతి సంఘం సమావేశంలో ఆయన మాట్లాడారు. గణేష్ మండపాల ఏర్పాటుకు ఆన్‌లైన్‌లో వివరాలు పొందుపర్చి పోలీస్ స్టేషన్‌లో ఇవ్వాలన్నారు.

పీఆర్‌టీయూ మండల అధ్యక్షుడిగా శ్రీనివాసులు

త్రిపురారం : నిడమనూరు మండల పీఆర్‌టీయూ అధ్యక్షుడిగా పాంపాటి శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శిగా మంత్రల సురేందర్ రెడ్డిని ఎన్నికయ్యారు. బుధవారం మండల కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో ఈ ఎన్నిక జరిగింది. కార్యక్రమంలో మండల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

అలసత్వం వహించొద్దు

వేములపల్లి (మాడ్గులపల్లి): సీజనల్ వ్యాధులు ప్రబలుతున్న నేపథ్యంలో వైద్యులు అప్రమత్తంగా ఉండాలని డీఎంహెచ్‌ఓ పి.శ్రీనివాస్ అన్నారు. బుధవారం మాడ్గులపల్లి మండలం పాములపాడు పీహెచ్‌సీని ఆయన సందర్శించి పలు రికార్డులను పరిశీలించి మాట్లాడారు. విధుల పట్ల అలసత్వం వహిస్తే చర్యలు తప్పవన్నారు. ఆయన వెంట డిప్యూటీ డీఎంహెచ్‌ఓ గీతావాణి, పాములపాడు పీహెచ్‌సీ వైద్యుడు సత్యనారాయణ పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

12వ వార్డులో వైద్యశిబిరం ఏర్పాటు

హాలియా : సీజనల్ వ్యాధులతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హాలియా మున్సిపల్ ఫ్లోర్ లీడర్, కౌన్సిలర్ చింతల చంద్రారెడ్డి అన్నారు. హాలియా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో పట్టణంలోని 12వ వార్డులో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ఆయన పరిశీలించి మాట్లాడారు. కార్యక్రమంలో సీహెచ్‌ఓ తావుర్యా, సూపర్‌వైజర్ వెంకటేశ్వర్లు, హెల్త్ అసిస్టెంట్ సైదులు, జావేద్, దయాసాగర్, లక్ష్మి, ఏఎన్‌ఎం కళావతి, ఉన్నారు.

‘మనబడి’ పనుల పరిశీలన

పెద్దఅడిశర్లపల్లి: మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మనఊరు–మనబడి నిధులతో చేపట్టిన భవన నిర్మాణ పనులను అదనపు కలెక్టర్ టి.పూర్ణచంద్ర బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంచేందుకు ప్రతిఒక్కరూ కృషిచేయాలన్నారు. ఆయన వెంట ఎంపీడీఓ చంద్రమౌళి, ఏఈ శ్రీనివాస్, జిల్లా కోఆర్డినేటర్ ప్రవీన్ రెడ్డి తదితరులు ఉన్నారు.

గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యం

అడవిదేవులపల్లి : మండల పరిధిలోని టెయిల్ పాండ్ వెనుక జలాల్లో బుధవారం గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైంది. మృతదేహం గుర్తుపట్టలేని స్థితిలో ఉందన్నారు. సమాచారం తెలిసిన వారు సీఐ సెల్ నంబరు– 8712670151కు ఫోన్ చేయాలని ఎస్‌ఐ శేఖర్ కోరారు.

రౌడీషీటర్లకు కౌన్సిలింగ్

అడవిదేవులపల్లి : మండలంలో ఈనెల 7వ తేదీ నుంచి ప్రారంభం కానున్న వినాయక ఉత్సవాలను శాంతియుత వాతావరణంలో నిర్వహించుకోవాలని అడవిదేవులపల్లి ఎస్‌ఐ శేఖర్ అన్నారు. బుధవారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్ నిర్వహించారు. అనంతరం వారిని మండల తహసీల్దారు ఎదుట హాజరుపరిచారు. వినాయక ఉత్సవాలను సందర్భంగా పాత నేరస్తులు సక్రమైన పద్ధతిలో నడుచుకోవాలన్నారు.

తహసీల్దార్ ఎదుట బైండోవర్

కొండమల్లేపల్లి : గణేశ్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా ఉండేందుకు పోలీసు శాఖ ప్రత్యేక చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా బుధవారం పలువురు రౌడీ షీటర్లను కొండమల్లేపల్లి తహసీల్దార్ ఎదుట ఎస్‌ఐ రామ్మూర్తి బైండోవర్ చేశారు.

జంగయ్య మృతి సీపీఐకి తీరనిలోటు

చింతపల్లి : సీపీఐ సీనియర్ నాయకులు పల్లపు జంగయ్య మృతి పార్టీకి తీరనిలోటు అని మునుగోడు మాజీ ఎమ్మెల్యే ఉజ్జిని యాదగిరిరావు అన్నారు. బుధవారం మండలంలోని గొడకొండ గ్రామానికి చెందిన జంగయ్య కొన్ని రోజుల నుండి అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందాడు.విషయం తెలుసుకున్న మునుగోడు మాజీ ఎమ్మెల్యే ఉజ్జిని యాదగిరి రావుతో పాటు నాయకులు ఆయన మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి పోలే వెంకటయ్య,ఉజ్జిని అంజల్ రావ్,వల్లపు లక్ష్మయ్య, పరశురాములు,పెద్దయ్య, సైదులు,ముత్యాలు తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదవశాత్తు కిందపడి ఆర్ఎంపీ మృతి

త్రిపురారం: ప్రమాదవశాత్తు కిందపడి ఆర్ఎంపీ మృతిచెందాడు. ఈ ఘటన మండల కేంద్రంలో బుధవారం చోటుచేసుకుంది. మండల కేంద్రానికి చెందిన చింతల నారాయణ ఆర్ఎంపీగా పనిచేస్తున్నాడు. నారాయణ మండల కేంద్రంలో ఇంటిని నిర్మిస్తున్నాడు. ఇంటి నిర్మాణ పనిలో భాగంగా లిఫ్ట్ పనులు జరిగే స్థలం వద్ద ప్రమావశాత్తు జారి పడ్డాడు. ఈ క్రమంలో మెడకు కేబుల్ వైరు బిగుసుకుపోవడంతో మృతిచెందినట్లు తెలిసింది. ఆయన మృతదేహాన్ని మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ సందర్శించి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు.

సీపీఎస్‌ను రద్దు చేయాలి

గుర్రంపోడు : కాంట్రిబ్యూటరీ పెన్షన్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని టీఎస్ యూటీఎఫ్ జిల్లా కోశాధికారి నర్ర శేఖర్ డిమాండ్ చేశారు. బుధవారం మండలంలోని పలు పాఠశాలల్లో సంఘం సభ్యత్వ సేకరణను ప్రారంభించిన సందర్భంగా మాట్లాడారు. కార్యక్రమంలో మధుసూదన్, భూతం సైదులు, నాయకులు పాండరయ్య, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

- ఎమ్మెల్యే బాలునాయక్

దేవరకొండ: పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ అన్నారు.బుధవారం పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో పట్టణ ప్రజలకు ఆయన గణేశ్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా మట్టి వినాయకుడి ప్రతిమలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గణేశ్ పర్వదినాన్ని ఆనందోత్సాహాల నడుమ ప్రశాంతంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహ, ఆర్డీఓ శ్రీరాములు, తహ సీల్దార్ గిరి బాబు, కమిషనర్ భాస్కర్‌రెడ్డి సంతోష్ కిరణ్,కొండ్ర మల్లీశ్వరిశ్రీశైలం, పొన్నెబోయిన సైదులు,గోవర్ధన్‌రెడ్డి పాల్గొన్నారు.

భూ సంబంధిత సమస్యలు పరిష్కరించాలి

దేవరకొండ నియోజకవర్గ పరిధిలో నెలకొన్న భూ సంబంధిత సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ అన్నారు.బుధవారం దేవరకొండ పట్టణంలో ఆయా శాఖల అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు.కోర్టు పరిధిలో ఉన్న భూ సమస్యలు తప్ప మిగతా భూ సంబంధిత సమస్యల పరిష్కారానికి రెవెన్యూ,పోలీస్ శాఖల అధికారులు చొరవ చూపాలని ఆయన కోరారు.మండల,గ్రామాల వారీగా ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను పరిశీలించి సమగ్ర సర్వే చేపట్టి పరిష్కరించాలని ఆయన పేర్కొన్నారు. సమావేశంలో ఆర్డీవో శ్రీరాములు,డీఎస్పీ గిరిబాబు, తదితరులున్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే బాలునాయక్

రైతాంగ పోరాటానికి అపూర్వ స్థానం



మాట్లాడుతున్న గోనె కుమారస్వామి

మిర్యాలగూడ అర్బన్: 1946 నుంచి 1951 వరకు సాగిన సాయుధ రైతాంగ పోరాటానికి చరిత్రలో అపూర్వ స్థానం ఉందని ఎంసీపీఐ కేంద్ర కమిటీ సభ్యుడు గోనె కుమారస్వామి అన్నారు. బుధవారం మండలంలోని యాద్గార్‌పల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన ఎంసీపీఐ జిల్లా కమిటీ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. సెప్టెంబర్ 10 నుంచి 17వ తేదీ వరకు నిర్వహించబోయే పోరాట వారోత్సవాలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కేంద్ర కమిటీ సభ్యులు వరికుప్పల వెంకన్న, వస్కుల మట్టయ్య, సూర్యాపేట జిల్లా కార్యదర్శి నజీర్, వస్కుల సైదమ్మ, నేతి వేణు, మోహన్‌నాయక్, సోమగాని వెంకన్న, రామాంజి, వీరయ్య, భరత్, ఆశీర్వాదం, మారయ్య, కిరణ్ పాల్గొన్నారు.

30వరకు పోషణ మాసం కార్యక్రమాలు నిర్వహించాలి

పెద్దవూర: ప్రతి అంగన్‌వాడీ కేంద్రంలో ఈనెల 30వ తేదీ వరకు పోషణ మాసం కార్యక్రమాలను నిర్వహించాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ వెంకాయమ్మ అంగన్‌వాడీ టీచర్లకు సూచించారు. బుధవారం మండలంలోని ఊట్లపల్లి అంగన్‌వాడీ కేంద్రంలో గ్రామ ఆరోగ్య పోషణ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. మొదటి వారంలో పోషణ ర్యాలీ, పిల్లలందరి బరువు, ఎత్తు, ఛాతి కొలతలు తీసి ఎస్ఏఎం, ఎంఏఎం పిల్లలను గుర్తించాలని అన్నారు. రెండవ వారంలో తల్లిపాల ఆవశ్యకతను, కిషోర బాలికలకు అనిమియా క్యాంపు నిర్వహించటం, పోషణ లోపం ఉన్న పిల్లలను ఎన్ఆర్‌సీకి రిఫర్ చేయడం చేయాలని సూచించారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం బిక్షపతి, అంగన్‌వాడీ టీచర్లు ఆర్ శారద పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సూపర్‌వైజర్ వెంకాయమ్మ

బీఆర్‌ఎస్ నేతలపై దాడి.. హేయమైన చర్య

- మాజీ ఎమ్మెల్యే నోముల భగత్

హాలియా : వరద బాధితులను ఆదుకునేందుకు వెళ్లిన బీఆర్‌ఎస్ పార్టీ బృందంపై కాంగ్రెస్ గుండాలు దాడి చేయడం హేయమైన చర్య అని నాగార్జునసాగర్ మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ అన్నారు. బుధవారం హాలియా పట్టణంలో తన నివాసంలో ట్రికార్ మాజీ చైర్మన్ ఇస్లావత్ రాంచందర్‌నాయక్‌తో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఖమ్మం జిల్లాలో భారీ వర్షాలతో ఇబ్బంది పడుతున్న ప్రజలను ఆదుకునేందుకు ఎమ్మెల్యేలు హరీశ్‌రావు, జగదీష్‌రెడ్డి, సబితా ఇంద్రారెడ్డి, కౌశిక్‌రెడ్డి, ఎంపీ రవిచంద్ర, మాజీ మంత్రి అజయ్‌కుమార్‌పై కాంగ్రెస్ నేతలు దాడులు చేయడం పిరికిపంద చర్య అని అన్నారు. ప్రభుత్వ నిర్లక్ష్యమే ఖమ్మం పట్నం నీట మునగటానికి కారణమన్నారు. 200 టీఎంసీల నీరు గంగ పాలైన నియోజకవర్గంలో చెరువులు నిండిన దాఖలాలు లేవన్నారు. నియోజకవర్గంలో సగం మందికి మాత్రమే రుణమాఫీ అయ్యిందని తెలిపారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభమై రెండు నెలలు అవుతున్న రైతు భరోసాకు దిక్కులేదని ఆయన విమర్శించారు. ఈ కార్యక్రమంలో వివిధ మండలాల అధ్యక్షులు కూరాకుల వెంకటేశ్వర్లు, జటావత్ రవినాయక్, పట్టణ అధ్యక్షుడు వడ్డె సతీష్‌రెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్లు జవ్వాజి వెంకటేశ్వర్లు, కామర్ల జానయ్య, మాజీ ఎంపీపీ ఏడుకొండలు, నాయకులు గుండెబోయిన వెంకన్న, బొల్లం రవి, వెంకట్‌రెడ్డి, అనుముల శ్రీనివాస్‌రెడ్డి, శంకర్, బొల్లం సైదులు, సురభి రాంబాబు, మెండె సైదులు, పామోజు వెంకటాచారి, రాజేష్ నాయక్, శశిధర్‌రెడ్డి, చెన్ను వెంకట్‌రెడ్డి, దుండిగల శ్రీను, వెంకటేశ్వర్లు నగేష్, తిరుపతి రావు, హరి నాయక్ తదితరులు ఉన్నారు.



సమస్యలు తెలుసుకుంటున్న మాజీ ఎమ్మెల్యే

త్వరితగతిన పూర్తి చేయాలి

తిరుమలగిరి(నాగార్జునసాగర్): మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాల నూతన భవన నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ కుమార్ అన్నారు. బుధవారం ఆయన కేజీబీవీ పాఠశాలను పరిశీలించి విద్యార్థులు ఎదుర్కొంటున్న సమ్యలను ఆయన అడిగి తెలుసుకున్నారు. పాఠశాల భవన నిర్మాణ పనులు వీలైనంత త్వరగా పూర్తి చేయాలని సూచించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు, రుచికరమైన భోజనాన్ని అందించాలని అన్నారు. ఆయన వెంట మండల పార్టీ అధ్యక్షులు కురాకుల వెంకటేశ్వర్లు, రవి నాయక్, మాజీ మార్కెట్ కమిటి ఛైర్మన్ జవ్వాజి వెంకటేశ్వర్లు, నాయకులు నాగేండ్ల వెంకట్‌రెడ్డి, చవ్వా నాసర్‌రెడ్డి, రాజేష్ నాయక్ తదితరులు ఉన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

మండలంలోని కొంపల్లి గ్రామానికి చెందిన బీజేపీ రాష్ట్ర నాయకులు, ఎన్ఆర్ఐ బొలిగోర్ల శ్రీనివాస్ సోదరుడు శ్రీరాములు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ బుధవారం వారి నివాసానికి వెళ్లి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మృతుడి కుటుంబాన్ని పరామర్శించారు.

పోషకాహారంపై అవగాహన

కొండమల్లేపల్లి : అంగన్‌వాడీ కేంద్రాలను గర్భిణులు, బాలింతలు సద్వినియోగం చేసుకోవాలని ఏసీడీపీఓవో సరళ అన్నారు. కొండమల్లేపల్లి అంగన్‌వాడి కేంద్రంలో బుధవారం నిర్వహించిన పోషణ కార్యక్రమంలో ఆమె పాల్గొని పోషకాహారంపై అవగాహన కల్పించారు. గర్భిణులు, బాలింతలు కిశోర బాలికలు తీసుకోవాల్సిన పోషకారాహారం గురించితెలియజేశారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ సూపర్‌వైజర్ మంజుల, అంగన్‌వాడి టీచర్లు జ్యోతి, శోభ, వెంకటమ్మ, మాణ్యిమ్మ పాల్గొన్నారు.

డిండి: మండల పరిధిలని గోనబోయనపల్లిలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో బుధవారం పోషక విలువలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ డానియల్, పీహెచ్‌సీ మండల వైద్యాధికారి ఎస్.శైలి.లింగయ్య,లక్ష్మయ్య పాల్గొన్నారు.

కాల్వలో పడి వ్యక్తి మృతి

మిర్యాలగూడ టౌన్: ప్రమాదవశాత్తు ఓ వ్యక్తి కాల్వలో పడి వ్యక్తి మృతిచెందాడు. ఈ ఘటన బుధవారం ఎస్‌ఐ నరేష్ తెలిపిన వివరాల ప్రకారం.. మిర్యాలగూడ మండలం వెంకటాద్రిపాలెం గ్రామ పంచాయతీ పరిధిలోని దుర్గానగర్‌కు చెందిన సోమవరపు మణి(32) బుధవారం గ్రామ సమీపంలోని సాగర్ ఎడమ కాల్వ నుంచి వచ్చే 8వ నంబర్ కాల్వ వద్దకు బహిర్భూమికి వెళ్లాడు. కాలువలోకి దిగుతుండగా మూర్ఛ రావడంతో కాలువలో పడి మృతిచెందాడు. మృతుడికి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. మృతుడి భార్య లావణ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని మిర్యాలగూడ ఆస్పత్రికి తరలించారు.

పీడీఎస్ బియ్యం పట్టివేత

నాగార్జునాసాగర్ : అనుమతులు లేకుండా తరలిస్తున్న పీడీఎస్ బియ్యాన్ని బుధవారం నాగార్జునసాగర్ పోలీసులు పట్టుకున్నారు. 30 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని తిరుమలగిరి సాగర్ నుంచి మాచర్లకు బొలేరోలో తరలిస్తుండగా పట్టుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

త్రిపురారం : సీజనల్ వ్యాధులతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని త్రిపురారం మండల ప్రత్యేక అధికారి వందనం శ్రీదేవి సూచించారు. బుధవారం మండలంలోని పలు గ్రామాల్లో ఆమె పర్యటించి నర్సరీలు, శ్మశాన వాటికలు, డంపింగ్ యార్డులను పరిశీలించారు. కార్యక్రమంలో ఇంచార్జీ ఎంపీడీఓ విజయ కుమారి తదితరులు ఉన్నారు.

అర్హులకు రుణమాఫీ అమలు

హాలియా : అర్హులైన రైతులందరికీ ప్రభుత్వం రుణమాఫీ అమలు చేస్తుందని ఏడీఏ వెంకట రవీందర్ అన్నారు. అనుముల మండలంలోని పాలెం గ్రామంలో బుధవారం మండల వ్యవసాయ అధికారి సరిత ఆధ్వర్యంలో రుణమాఫీ కానీ రైతు కుటుంబాల గుర్తింపు సర్వే నిర్వహించారు. ఈ సర్వేను హాలియా ఏడీఏ వెంకట రవీందర్ పరిశీలించి మాట్లాడారు. అర్హులైన రైతులందరికీ ప్రభుత్వం రూ.2లక్షల వరకు రుణమాఫీ చేస్తుందని, రైతులు ఆందోళన చెందవద్దని అన్నారు. రుణమాఫీ కాని రైతులు పట్టాదారు పాస్‌పుస్తకం, ఆధార్‌కార్డు జీరాక్స్‌లు, కుటుంబ సభ్యుల ధ్రువీకరణ ఫారం నింపి మండల వ్యవసాయ అధికారులకు అందించాలని కోరారు. అనంతరం 32 మంది రైతుల ఆధార్ కార్డు, ఇతర ధ్రువపత్రాలను, పట్టాదారు పాస్ పుస్తకం, క్రాఫ్ లోన్ బ్యాంక్ అకౌంట్ వివరాలను పరిశీలించి కుటుంబ సభ్యులతో సెల్ఫీ దిగి రైతు భరోసా పంట రుణమాఫీ పోర్టల్‌లో అప్‌లోడ్ చేశారు. కార్యక్రమంలో ఏఓ సరిత, ఏఈఓ రమేష్, రైతులు తదితరులు ఉన్నారు.